# ★ మయసభ ★

తాడిగిరి పోతరాజు

ఆమాట వినగానే, అతను ఉన్నపళంగా విరుచుకుపడ్డాడు.

‘ఇంకా నిన్న కొంచెం అంతా ఊడ్చి మీ పుట్టింటి వాళ్ళకు కట్టబెడితే, నేనూ నా పిల్లలు చిప్ప చేత్తో పట్టుకొని రేపు వీధులవెంట వెళ్ళాలి చేసేదానికి ఒక హద్దు అదుపూ ఉండాలి బుద్ధిలేక పోతే సరి” రుసరుస లాడుతూ కోటు వంకెకు తగిలించి తీక్షణంగా ఓ చూపు విసిరాడు ధర్మపత్ని వైపు

‘అమ్మాయ్ .. కస్తూరీ కాసిని మంచి నీళ్ళు పట్రా’ కేకేశాడు.

“ఆహా! ఇక్కడేదో రూపాయలు కోళ్లు పీకుతున్నామనుకొంటున్నాడా ... అంటు”. “మీ వద్ద ఉండేగా సర్దండి .. లేకపోతే మిమ్మల్ని కొట్టి కొరతవేస్తాడా? దేనికా రుసరుసలు ... కాలం ఎప్పుడూ ఒకేలాగుండదు ... ముప్పై యాభై రూపాయల కోసం ఎందుకింత సాధింపులు ... లేవంటే పరిపొయ్యేదానికి” ఆమె వంటగదిలోనికి వెళ్లిపోయింది.

“పాడు పిల్లలు ... ఎక్కడి వస్తువులు అక్కడే వుంచరు గదరా .. దీనితో అవసరం ఎవడికి వచ్చిందిరా? అక్కడే వుండనీ” వివేకానందుని ఉపన్యాసాల పుస్తకం చేతితో పట్టుకొని వంటగదిలో ప్రవేశించాడు.

“ఇదిగో ... నిన్నే”... నిమ్మరసంలో పంచదార కలుపుతూ ఆమె తలఎత్తి చూడలేదు.

“ఇదిగో ... నిన్నే ...” “ముప్పై యాభై రూపాయలని తేలిగ్గా అనేశావ్ ... నీవు సంపాదిస్తే నీకు తెలుస్తుంది ...”

“మేం సంపాదిస్తే ఈ మాటలు పడాల్సిన కర్మదేనికి ... తీసుకోండి” నిమ్మరసం గ్లాసు చేతిలో పెట్టింది. తియ్యని చల్లని నిమ్మరసం గొంతులో జారి ఉడికిపోతున్న శరీరంలో వేడిని ఒక మోతాదు తగ్గించింది

“అంటే నీకు కోపం వస్తుందిగానీ .. ఇటు చూడు ... ఇదివరకిచ్చిన రెండువందలు ఏమి చేశాడు చెప్పు ... అప్పులవాళ్ళు ఇంటిచుట్టూ తిరుగుతున్నారు ... పరువు పోతుందని కాళ్లా వేళ్లా పడి, మళ్ళీ డబ్బు తీసికెళ్ళి పేకాటలో పెట్టాడా? ఇది ఇప్పుడు ... ఏ ‘బ్రాకెట్’లో పెట్టడానికో అని నా అనుమానం” కొద్ది కొద్దిగా చప్పరిస్తూ పెరట్లో బాదం చెట్టు వేపు నడిచి స్టూలుపై చతికిల బడ్డాడు, ఆమెకేసి చూస్తూ. ఆమె కాకరకాయల నుండి నీరు వారుస్తూ సమాధానం చెప్పింది

“సరె ఎప్పుడో ఏదో చేశాడని దాని నేపట్టుకొని సాధిస్తే ఎలా? ఇప్పుడు వాడ్ని మనం అడక్కపోతే ఏం బాగుంటుంది? ... ఆ గొలుసు హీనపక్షం వందయినా అమ్ముతుంది. ఇవాళతో గడువు తీరిపోతుందట ఈరోజు డబ్బు కట్టకపోతే గొలుసు వాడే “స్వాహా” చేస్తాడట

“ఛీ ... ఛీ ... ఎంత బరి తెగించి పొయ్యాడు ... ఇల్లాలి ఒంటి మీద నగలు తాకట్టు పెట్టే కొడుకొచ్చాడన్న మాట వీడి వ్యవహారం ... ఇద్దరు పిల్లలు కల్గినా, మన వాడు తోవకు రాలేదన్న మాట

“ఆ దేకదూ? ... నేను నెత్తిన నోరు పెట్టుకొని చెప్పేది ... ‘అమ్మడూ, పొయ్యికింద కట్టెలు లోనికి నెట్టు ..’

“సరే ... ఇంకేం కానియ్యి ... ఆ కోమటి రంగయ్యకు నేనేలానో చెప్పాలంటూ! ఆ డబ్బు ఇటు సర్దు ... కర్మ ... మనం బాగుపడటంతే” ఒక్క క్షణం ఆగి మళ్ళీ అన్నాడు ... “అసలీగొలుసు తాకట్టు పెట్టిన మాట నిజమేనా?!”

“అయ్యో ... రామ ... వాడ్ని వెంటబెట్టుకొనే వచ్చాడండీ వాడి గడ్డం వాడూ పాడుగాను తురక సాయిబు — ఇంట్లోకొస్తుంటే చీదర పుట్టుకొచ్చింది. నా కొడుకి ఉసా గడ్డి అతను వడ్డీ ముందుగానే పుచ్చుకొని మిగతా డబ్బిచ్చాడంట ... సరే మీ బావగారొచ్చాక వారినడిగి చూస్తానన్నా ..’ అలా అంటే కాదే, ఏలాగైనా ఈ పూటకు విడిపించాలి ... లేకపోతే నా పరువు పోతుంది..’ అని కళ్లవెంట నీళ్ళు పెట్టుకున్నాడండీ ... మీ ముందు నిలబడడానికి చచ్చిపోతున్నాడు ...”

‘అసలు పరువు వుంటేనా పోవడానికి’ విసవిసా లోనికెళ్ళాడు. దండెం మీదనుండి లుంగి తీసుకొని ధోవతులు మార్చుకొన్నాడు. పంచపాళీలో వున్న మడత కుర్చీ గదిలోనికి లాక్కొని వివేకానందుని ఉపన్యాసాలు చదువుకోసాగాడు. బయట చిన్న పిల్లలు వెన్నెట్లో నీడత్రొక్కుడం అడుకొంటున్నారు. “ఔట్ . ఔట్ .” అని పెద్దగా అల్లరయి పోతుంది. ఆయన విసుక్కొంటూ గది తలుపులు వేసుకొన్నాడు. ఎనిమిది గంటలవేళ వారి శ్రద్ధ పుస్తకంనుండి మళ్లింది.

‘మామయ్యా ... మామయ్యా!’ పిల్లలు చుట్టి ముట్టిన కేకలు.

“ఆ... రెట్ ... ఆడుకోండి ఆడుకోండి నాన్నగారొచ్చారా?” అంటు ముద్దుగా అడిగాడు. అప్పైన అక్కాయ్ .. అక్కాయ్’ అంటూ వంటగదిలోనికి దారితీశాడు

‘ఇదే .. మీ బావ ప్రక్కగదిలో చదువుకొంటున్నారా! ... పెద్దగా మాట్లాడకు ... అయితే డబ్బు కావల్సిందేనా? ఆమె మధ్యగదిలోకొచ్చి మాట్లాడటం మొదలెట్టింది

“అవసరం లేకపోతే ఇన్ని సార్లు తిరుగుతానా అక్కయ్యా!... చూడు వాడు నన్ను దయ్యంలా వదలకుండా తిరుగుతూంటె ...’ బయటికి వేలు చూపించాడు వినయంగా.

“ఒరేయ్ ... శీనూ ... నాకు సుతారం, నచ్చలేదురా! నీ వ్యవహారం ... నీవు బ్రతిక

న్నా సుఖపెడుతున్నావ్ ... నాన్న నిన్ను ... ... చి గొప్పవాణ్ణి ... య్యాల వుంటే చదువు సంధ్య లేకుండ తిరి గాలి ... నీ దిగులుతోనే పోయ్యార్రా నాన్న. ... ఆ ఆస్తంతా ఊడ్చిపారేసివి మీ బావగారు ... ఏళ్ళనూ బ్రతిమిలాడి నీకో ఉద్యో గం ఇప్పిస్తే అక్కడ నీకు కాలు నిలువకపోయె ... ఎప్పుడురా తెలుసొచ్చే ... పాడు గా ... ఏ ముహూర్తాన పుట్టావో గానీ ... ఇప్పటికైనా ... మార్చుకోరా!

'‘ఇక్కడెందుకు ... అసలకి డబ్బిచ్చివస్తా... బయట నిలబడ్డాడు నాకోసం — తరువాత తీరిగ్గా మాట్లాడుకొందాం ...'

'‘ఇదిగోరా ... యాభై రూపాయలు ... మీ బావ ఎవరిన్నో చేబదులడిగి తెచ్చాడు రెండురోజుల్లో సర్దుతామని చెప్పి...” డబ్బు అతని చేతిలో పెట్టింది

“రెండురోజుల వరకూ ఎందుకూ? రేపు ఉదయమే తెచ్చిస్తాను ... కే ...టి వరకు అగ ... కదూ? ఇటొచ్చిందీ ... సరే నే వెళ్తా నక్కయ్యా. మళ్ళీ పెద్దబజారుకెళ్ళి ‘నెక్లెస్’ విడిపించుకొని ఇంటికెళ్ళాలి ... మీ మరదలు ఎదురు చూస్తూవుంటుంది” వెన్నెల్లో నిలబడి ఎదురు చూస్తున్న మనిషిని కలుపుకొని అదృశ్య మయ్యాడు

వాళ్లు వెళ్ళినవైపు తీక్షణంగా చూసి వెనక్కి మళ్ళాడు గృహస్థుడు. లుంగీ బిగించి కట్టుకొని వంటగదిలో ప్రవేశించాడు. ఎవ్వరూ ఎవర్నీ పలుకరించటంలేదు. నాల్గు మెతుకులు ఎంగిలిపడిలేచి, తువ్వాలుకు చెయ్యి తుడుచు కొంటుండగా, ఇంటిముందు రిక్షా ఆగిన చప్పు డైంది. కళ్లు గుచ్చి గుచ్చి చూచాడు వెన్నె ల్లోకి. ఓ చంటి పిల్లవాణ్ణి భుజాన వేసికొని ఒక ‘స్త్రీ’ గిగి లోనికొచ్చింది.

“ఏం! అత్తయ్యా ఇంత పొద్దుపోయ్యాక వచ్చావ్? చదువుకొంటున్న కస్తూరి లేచి ఎదురుగ్గా వెళ్ళి పిల్లవాణ్ణి అందుకొంది.

“అసలు పొద్దెలాడే వద్దామనుకున్నా ... కాస్త వీడికి ఒళ్లు వెచ్చగా వుంటే డాక్టరమ్మకు చూపెట్టి వస్తున్నా. అయితే నాన్నగారు ఇంటికొచ్చారా కస్తూరీ” ఆయాసంగా మాట్లాడసాగింది.

“ఎప్పుడో వచ్చారు ... వంట గదిలో వున్నారు,”

“వచ్చారా! హమ్మయ్య! నాకు గుండెల్లో గుండెల్లేవు” కళ్లలో నీళ్లు వత్తుకుంది.

“ఏమైందత్తయ్యా ... నీ ‘నెక్లెస్’ ... నీకు సురక్షితంగా చేరుతుంది. మామయ్య ఇపుడే వెళ్ళాడు ఒక అర్ధగంట క్రితం ...”

చెయ్యి తుడుచుకొండూ మధ్య గదిలోనికి వచ్చాడు అతను

'‘నగలు కేమమ్మా. పాడు నగలు .. ఇవ్వాళ కాకపోతె రేపు కొనుక్కుంటాం ... పాడు అపనిందలెలా భరిస్తాం ...'

“నగలు తాకట్టు పెట్టినంత మాత్రాన మన గౌరవానికేం భంగం రాలేదత్తయ్యా! పరిస్థి తులు మానవుల్ని తారుమారు చేస్తాయి. ఇంత చిన్న విషయానికి ... బజారు పాలయిం దనుకొంటే ఏలా??”

ఆయన, యథాలాపంగా వాలు కుర్చీలో కూలబడ్డాడు ప్రక్కగదిలో, వక్కపొడి డబ్బా మూత తీసూ ...

“నాకే మనస్సు ఎలానో అయిపోయిం దమ్మా ... పాపం ... వదినగారు ... అసలే ఆమెకు గుండె దడదడ ... ఎలాగుంటుందో అని పరుగెత్తుకొని వచ్చా ...”

“ఇంత చిన్న విషయానికి గుండె దడ దడ దేనికి???”

“నీకు అనుభవం తక్కువ కస్తూరీ ...డబ్బు పోతే పోయింది పోలీసులతో ఎంత గొడవ. పద అమ్మను చూద్దాం ..” లోనికెళ్ళారు

“నాకు మధ్యాహ్నమే తెలిస్తే అప్పుడే వచ్చేదును వదినా ... అయితే ఇప్పుడు అన్నీ తేలిపొయ్యాయి కదూ?

“ఏమిటమ్మా?”

“అదే అన్నయ్య సంగతి”

“వారికేమయిందని ...”

“పోలీసులు పట్టుకెళ్లారటగా ...”

“ఎవర్నీ — ఏమిటీ!! నీకేమయినా పిచ్చి గాని పట్టలేదు కదా ... కూర్చో...” చాప వేసింది. వాళ్ల చుట్టూ పిల్లలు మూగారు.

“అన్నయ్యగారి ఆఫీసులో ఐదు వందల రూపాయలు పొయ్యాయటగదా? ... ఆ నింద అన్నయ్యమీద మోపారని చెప్పాడు వీళ్ల నాన్న” చంటి పిల్లవాన్ని తాకింది.

తరువాత కస్తూరి నవ్వును దాచుకొంటు అడిగింది.

“ఐదు వందలు కట్టి బావగార్ని రక్షించు కోపోతె నేనుండెందుకు? మన పరువు ప్రతిష్ట గంగలోకలుస్తుందని నా నగలన్నీ తీసి కొచ్చాను. అమ్మ డబ్బు గట్టి అన్నయ్యను విడిపించాలని చెప్పాడు తమ్ముడు.”

ఆమాటలన్నీ విన్న ఇంటి కామందు గాలి వానలా విసుగ్గా వాలాడు ఆ మహిళా మండలి మధ్య...

‘నే చెబితే విన్నావా? ఇదేదో పెద్ద ఎత్తు వేశాడంటే, వినకా ... తిక్క కుదిరింది పో పిల్ల ఒంటిమీద నగలూ, డబ్బు అన్నీ ఒక్క దెబ్బన తుడిచి పారేశాడు ... పోండి ... పోండి నోరెత్తారా, గొంతు పిసికి పారేస్తా... చూస్తా ... నా గడప తొక్కమను, ఇది మొదలు చేసుకొని ...'

ఆడవాళ్లూ పిల్లా, జెల్లా అందరూ బిరబిర మంటూ పెరట్లోకి నడిచారు.

‘ఏమండోయ్ — భోజనాలయ్యాయా? పాడు వడగాలి ... తొమ్మిదయినా తగ్గలేదు’

“అహా ... రండి ... రండి ..” అంటూ ముఖకవళికలు మార్చుకొని అతను వాకిలికి ఎదు రుగ్గా నిలబడిన అతిథిని ఆహ్వానించాడు. వీధి అరుగుమీద చతికిలబడ్డారు ఇద్దరూ.

‘ఏమిటి? .. ఈరోజున కానిస్టేబుల్ కూడా రాలేదు తీరిక లేదా? వచ్చిన పెద్ద మనిషిని ప్రశ్నించాడు.

‘... తీరికేమిటి లెండి? ... చస్తే తీరిక .. ఆ ‘మనోవర్తి దావా’ నకళ్ళు అవీ తయారు చేసి డబ్బు కట్టడంతో సరిపోయింది. మీకు తెలి యనిదేముంది?...' అతను జవాబిచ్చాడు.

“నాకేం తెల్సు .. భలేవాళ్లే ...”

'సరిపోయె ... మీకు తెలియకపోతె నా కేనా తెలిసింది? మీ బావమరిది శ్రీనివాసరావే వచ్చి మా ప్లీడరు గారికి ఐదువందల రూపాయ లిచ్చి వెళ్ళాడు. మిగతా డబ్బు రేపుచూస్తా నన్నాడు. మీరు కూడా ఒక యాభై సర్దు తానన్నారటగా ... అవునా?' ...

తల వూపాడు ఖాళీగా – ఔనన్నట్లూ – కాదన్నట్లూ తెలియకుండా.

'అదే నేనూ చెప్పేది. అసలు నాకు తెలియక అడుగుతాను. ఈ కేసులో మీ వాడు ఎందుకు తిరుగుతున్నట్టు... సరోజనః శ్రీ మీ వాడికి వున్న సంబంధమేమిటి?'

'సమ్మంధమేమిటి? ... తెగించిన వాళ్లకు'

'అంటే వున్నట్లుండీ .. రామ రామ ... మీరు చూశారా! తలచెడిన ముండ లాగుం టుందా? .. అది ..' దాని కట్టూ బొట్టూ ముత్తయిదులానే వుంటుంది. ఒక్క రిక్షాలో పక్కపక్కనే కూర్చొని వచ్చారు ఆవేళ మా ప్లీడరు వద్దకు ...'

'ఇక ఆ విషయాలు చెప్పకండి. పొయ్యే కాలమొస్తే ఏం చేస్తాం? .. అవ్వ ... ఫలా నా కోదండరామయ్యగారి బావమరిది ఇలాంటి వాడంటే నా పరువు పోతుంది'

'అయితే మీ కళ్ళు కప్పి చేస్తున్నాడన్న మాట ఇంతా! .. కొద్దిగా అగ్గిపెట్టె తెప్పిం చండి' అట్టే కోరుక్కుంటూ ప్లీడరు గుమస్తా.

'ఒరేయ్ ... గోపాలం. అగ్గి పెట్టె తీసుకురా ..! .. చూడండి ఎన్ని వేలకు వెయిం చాడు మావాడు దాణా .. ?'

'వేలం భిక్ష ... పొలం గట్రా అన్నీ చూసుకుంటే లక్షన్నర దాకా వుంటుంది.

'దానికున్న ఆస్తి చాలక ఇంకా భర్తతరపు ఆస్తి ఎందుకు దానికి? ఎవడికి కట్టబెట్టడానికి?

'ఆడేమన్న మాటలెండి ఎవడికి తిరగ్రాస్తే మరేమి, వాడికే దక్కుతుంది. మీ వాడు అగ్గి పెట్టె పనేలేదు సరేలెండి ఇంటికెళ్ళి కాల్చు కుంటూ నిద్రకూడా వస్తోంది.

ప్లీడరు గుమస్తా నిష్క్రమించాడు.

◆ ◆ ◆

ఆవేళ సాయంత్రం ఐదుగంటలకు ఫైల్స్ అన్నీ ముడివేసి వరుసగ్గా అమర్చుకొని మరొక్క సారి బల్లచుట్టూ పరికించి చూచాడు కోదండ రామయ్యగారు. ఏదో దరఖాస్తు క్రింద బడి వుంటే 'పేపర్ వెయిట్' క్రింద పెట్టి కోటు బుజాలకు ఎక్కించుకోసాగాడు.

'సార్! అయ్యగారు రమ్మంటున్నారు. ప్యూన్ వార్త మోసుకొచ్చాడు. అతన్ని అనుస రించి స్ప్రింగ్ తలుపులు నెట్టుకొని కలెక్టరు గారి బల్లదగ్గరగా ముందుకు వంగి నిలబడ్డాడు చేతులు వెనక్కి కట్టుకొని.

'ఈ శ్రీనివాసరావు గారిదేదో అప్లికేషన్ వుందట చూడు. చక్కరకోటా పర్మిషన్ బాపతు త్వరగా నా వద్దకు పట్రా.' ఇంగ్లీ షులో కూశాడు.

తలఎత్తి టేబిల్ ముందున్న వ్యక్తికేసి చూశాడు. ఖాదీ సిల్కు లాల్చీ. బంగారపు ఫ్రేముతో ఉన్న చలువకళ్లాలు పెట్టుకున్న కళ్ళు పేపరు చూస్తున్నాయి. రెండు పోటులో చూపు మరల్చుకొని తన సెక్షన్ కెళ్ళి ఫైలు తెచ్చి వారిద్దరి వినయంగా నిల బడ్డాడు.

'రేపు ఈ విషయం చూస్తాం. వెళ్దామా?' అంటూ పొంగనోట్లో పెట్టుకొని లేచాడు ఆఫీసరు.

ఇద్దరూ మాట్లాడుకుంటూ దిగుతుంటే కోదండరామయ్యగారు నాల్గడుగులు వెనగ్గా దిగారు.

'పోర్టికో'లో వచ్చి ఆగాయి జీపు– చిన్న కారు. రెండు ఒకదాని వెంట మరొకటి జారి పోయాయి. అతను నోరు తెరచుకొని వెళ్ళిన్న చిన్న కారుకేసి చూస్తూ వుండి పోయాడు.

'ఏమండోయ్ – రామయ్యగారూ? ఇంటికి వచ్చేదిలేదా?' జిల్లాకోర్టు ప్రహారీ అవతలనుండి ప్లీడరు గుమాస్తా శేషాద్రి కేక వెయ్యటంతో ఈ లోకంలో పడ్డాడు. మళ్ళీ ఒకసారి తన బల్లవద్దకెళ్ళి అన్నీ సర్దుకొని మిత్రునితో అడు గులు కలిపాడు.

'ఈ వేళ పేపరు చూశారా?'

'ఏమిటి? కొత్తగా అడుగుతున్నారు' అయిదేళ్ళయింది పేపరు చూసి'

'అది కాదండి చైనావాళ్ళు సంగతి కాదు. మీ బావమరిది శ్రీనివాసరావుగారు. గుంటూరు గా ముద్రించిన పేరు ఎవరు విప్పి ఫోటో మీద వేసి పెట్టి మావెళ్లారు.

'మడిచుండి మూసిన వ్యక్తి శ్రీ శ్రీనివాస రావుగారు' చదివి మళ్లీ పేపరు యథావిధిగా మడిచి పారేశాడు.

'మీ వాడికి 'మినిష్టరీ' లెవల్ లో గూడా బాగా పలుకుబడి వున్నట్లేగా! .' రామయ్య గారు పిల్లలు కలవాన్ని మీరు, నాకొక సహా యం చేసి పెట్టాలి.

'అయ్యో .. రామ . రామ. ఆ మాత్రం నమ్మకం లేకపోతె ఎలా? మేము మాత్రం గడచి గట్టెక్కామా. కానీ డబ్బుమాత్రం...' ననిగాడు.

'మరే...నెలాఖరని నాకు తెలియదూ?... అది కాదు. మా పెద్దవాడు పి. యు. సి. తప్పి ఊరకే తిరుగుతున్నాడు కాబట్టి మీ బావ మరిది శ్రీనివాసరావుగారితో చెప్పి వాడిని ఆ 'జిల్లాపరిషత్తు'లో ఇంత గుమాస్తాగా వేయించమనరూ? పుణ్యముంటుంది. వాడికో పదిరాళ్ళు వంపాయిస్తే..'

'పచ్చి వెలక్కాయ' నోట్లో పడ్డంత పనయింది.

'శేషాద్రిగారూ.. మా వాడికి నిజంగా అంత పలుకుబడి వుందంటారా? .. మీ పిచ్చి గానీ, అడ్డగాడిద. ఏదో నల్లుగురు నాయకుల వెంట తిరిగం – నే వాడేదో పెద్ద 'ఇదయి' పోయ్యాడనుకోకండి.'

'అక్కడే మీరు పొరపాటు పడు తున్నారు. రోజులు వాళ్ళవి ఒప్పుకోండి.. మీరు చూస్తుండగా కలెక్టరుగారితో కలసి వెళ్తున్నాడా?'

అంగీకార సూచనగా తలవూపాడు..

'దేనికయినా డబ్బుండాలి రామయ్య గారూ. డబ్బు- ప్రధానం – ఆ సరోజనమ్మ పుణ్యమా అంటు, అన్నీ అమిరాయి. మన లాంటి చిన్నచిన్న కుటుంబాలలో ఈ విధంగా జరిగితే అందరూ వేలెత్తి చూపెట్ట పోయ్యారూ? ఏది చేసినా పెద్దవాళ్ళకు చెల్లు

...సంగి. ఆవేళ మీవాడు 'జావా'లో ఎందుకు గాడో కీలకం ఇప్పటి కయినా అర్థ మయిందా . . . దానికి ఎవరూ ముందు ఎవరు లేరు . . .'

'కాని . . . దానికి, వయస్సులో ఇదేం పొయ్యే కాలం . . . మావాడికన్న ఒక అయి దేళ్ళు అదే ఎక్కువనుకుంటా.'

'వయస్సేమిటి లెండి ఈ విషయంలో — గాని. మొత్తానికి అలాంటి కామధేనువు ఒక టుండటం అదృష్టమే — మీ వాణ్ని అంటు న్నానని ఏమనుకోకండి. అటంతా తిరిగి పొయ్యేదానికంటే ఇటు రైలు కట్ట దాటి, దొంట్లోగుండా దూరిపోతే సరిపోదూ . . .' ఇనుప కటకటాలకేసి చూపెట్టాడు

'ఒక అడుగు దూరమయినా . . . మంచి బాటన నడుద్దాం.'

'సింగినాదం . . రండి.' ఇద్దరూ ఎక్కే వంగ లేదని నిర్ణయించుకొని దోవతులు పైకి తీసు కొని జాగ్రత్తగా 'సిగ్నల్' తీగలు దాటి కట్ట దిగి ఇనుప కటకటాల మధ్యగా దూరి రోడ్డుపై పడ్డారు.

'సరే నేను పెద్దబజారుమీదుగా వస్తా. పదారాగ 'కూపన్' కొత్తది ఇన్యూ చేస్తా మన్నారు... ఇంతవరకు అతీలేదూ. గతి లేదూ!' కోదండరామయ్య గారన్నారు

'అలానే. మళ్లీ చక్కెర ఎప్పుడు వస్తుందో కనుక్కోండి. మరి.. నే చెప్పిన విషయం . ఇవాళ భోజనలయాక శ్రీనివాసరావు గారిం టికి వెళ్దాం...ఏమంటారు?'

'దిక్కులు చూశాడు కోదండరామయ్య గారు . గుటుక్కుమింగి సమాధానం చెప్ప డానికి ఉద్యుక్తుడయ్యాడు.

'అది కాదండీ. నే నొకటి చెప్తాను మరో మనుకోకపోతే. ఈలాంటి నీతి నిజాయితీలేని వెధవలతో నేను మాట్లాడనండి. గుట్టు చక్కంగా దేవుడిచ్చి నంతలోనే కాలం వెళ్ల దీయటమే నా సిద్ధాంతం. ఎక్కడివరకూ ఎందుకు మూడేళ్ళనాడు రావల్సింది నా ప్రమోషన్ —

'ఇటు ప్రక్కకురండి . . . ఈలాంటివాళ్లు కళ్ళు మూసుకొని నడుపుతారు. నేను చెప్పేది కూడా అదేనండి. మీకంటే జూనియర్లకు సూపరింటెండెంటు ప్రమోషన్ ఇచ్చారా?... ఏలా? . రికమండేషన్... అంటే సీని మరిట్' పరికారం ఇస్తున్నారా! మీ శ్రీనివాసరావు గారు తెలుసుకుంటే చిటికెలో పని.'

'సరే. నా విషయం పోనీయండి. మా అబ్బాయి విషయం ఎలా చేద్దాం, అయితే నేను మాత్రం వారివద్ద కెళ్ళను.

'ఆ రామలక్ష్మమ్మగారి ద్వారా ఈ పని అవుతుంది. మీ రంటె ఎలా అయినా పరాయి వాళ్ళు. కానీ తను, తోబుట్టువు మాట తీసి వెయ్యలేదు. ఏమనుకోకుంటా రేపు ఓమారు వెళ్ళి ఆయన చెవిన వేసిమ్మని చెప్పండి'

'సరే అలాగా... భోజనాలయ్యాక వస్తా' రుగారు కోదండరామయ్య పెద్దబజారు వైపు పురోగమించాడు. ప్లీడరు గుమాస్తాగారు ఇంటివైపు తీసికెళ్లే సందులో, చొరబడ్డారు

◆ ◆ ◆

రెండవ రోజు రామలక్ష్మమ్మగారు రిక్షా దిగింది. గేటు బయట నుండి లోనికి చూసింది. అందమైన చిన్న బంగళా. పూల కుండీలలో వికసిస్తున్న రంగు రంగుల పువ్వులు- క్రోటన్ మొక్కలు కిటికీలకు ద్వారబంధాలకు ముచ్చ టయిన పరదాలు వేలాడుతున్నాయి. ఎలు గొడ్డులాంటి అల్సేషన్ కుక్కకు తల నిమురు తున్నాడు నౌకరు. సైగ చేసి వాడిని బైటకు పిలిచింది కుక్కతోసహా పరామర్శించటానికి వచ్చాడు వాడు

'ముందు దాన్ని తోలు' ఆమె గొంతు వణికింది.

'మావాడు శ్రీనివాసం ఉన్నాడా? ఉంటే మీ అక్కయ్య వచ్చిందని చెప్పు'

'అయ్యగారు ఉట్టినే కూర్చున్నారు, రండి' లోనికి తీసుకెళ్లాడు నౌకరు పరదా తొలగించు తూ 'ఇక్కడ కూర్చోండ' ని నౌకరు లోనికి వెళ్లాడు.

'అక్కాయ్ ఏమిటీ? తమ్ముడు ఇన్నాళ్లకు జ్ఞాపకం వచ్చాడన్న మాట. నావద్దకని బావతో చెప్పే వచ్చావా?' క్రిందవరకు ముచ్చటగా వేలాడుతున్న సిల్కు లాల్చీ. లాల్చీ నుండి అతని నిండైన విగ్రహం కొట్టొచ్చినట్లు కనబడు తోంది. హుందాగా నడుచుకుంటూ వచ్చి సోఫాలో కూర్చున్నాడు. ఇంటి ముందు కారాగిన శబ్దమయింది.

ఆమె నవ్వుతూ పెదవి కదల్చబోయింది నౌకరు చీటీ తెచ్చి అందించాడు 'అబ్బబ్బ ఊపిరి పీల్చుకోనివ్వరుకదా. దొంగ లంజకొడు కులు. ఒకని తరువాత ఒకడు. విసుగూ విరామం లేకుండా! సరే ఏడవమను' ఇంకా రెండు బూతులు తిట్టి ఠీవిగా కూర్చున్నాడు బంగారపు 'ఫ్రేమ్' సులోచనాల జోడు తుడుచుకొని ముక్కుమీద ఎక్కించాడు. ఆమె ప్రక్క గదిలోకి నడిచింది.

అతిథి ప్రత్యక్షమయ్యాడు. చంకలో తోలుసంచి జారిపోకుండా చేతులు కలిపి 'నమస్తే'. రండి. రండి ఏమిటి విశేషాలు. ఈ మధ్య కనబడటంలేదు. అంతేలెండి మళ్ళీ అవసరం పడేదాకా జ్ఞాపకం రాము' కరచాలనం చేస్తూ అన్నాడు.

'అయ్యయ్యో! ఎంతమాట సెలవిచ్చారు. వాడ్నడగండి. ఎన్నిసార్లు మీకోసం వచ్చి నానో' నౌకరుకేసి చూపించాడు.

'అలానా. వాడు నాకెప్పుడూ మీ విష యమే చెప్పనేలేదే! సరే. ఏమిటి విశేషాలు.'

'ఆ విషయం ఆలోచించి వచ్చారా?'

'ఏ విషయం?'

'అదే ఆ సిమెంటు 'లైసెన్సు' విషయం కనుక్కోమ్మని చెప్పాను.'

'అదా రెండు సార్లు నేనే స్వయంగా వెళ్ళాను. రెండు సార్లు మినిష్టర్‌తో 'ఫోన్' చేయించాను. అప్పుడది సెక్రెటరీ టేబిల్ మీద కొచ్చింది. ఇక మిగతా రెండు గోనాలూ దానితో సరిపోయింది. అదే మీ ప్రక్కవూరు వాళ్ళ కోఆపరేటివ్ 'రూరల్ బ్యాంకు' ఎలక్షన్ 'స్టే' ఆర్డరు తీసుకు రావడంతో సరి పోయింది. 'ఎలక్షన్స్' వాయిదా వెయ్యక పోతే చిన్న ముఠా వస్తుందని ఒకటే గోల ప్రెసిడెంటు పార్టీ . . . పూర్తయేప్పటికి నా తాతలు దిగొచ్చారనుకో. హైదరాబాదు వెళ్ళానంటె గాలా . . . సవాలక్ష పనులు చెబుతారు'

'అయితే మనపని ఎప్పుడు చేయించుతా నంటారు.'

'చూద్దాంలే ఈసారి హైదరాబాద్ వెళ్ళి నప్పుడు.'

'ఎప్పుడో వెళ్ళినపుడు చూస్తానంటె ఏలా నండి?'

'మరేం చెయ్యను చెప్పండి. కాలు కదపటానికి వీల్లేని పనులు చూస్తున్నారుగా . . . రేపు మీ ఊరు 'ప్రోగ్రాం' వుంది. ఏమిటి ఆ రోడ్లు కాలవ మాకెక్కటం లేదు. ఊరు పెద్ద చెఱువు బాగుచేయించాలని సంతకాలు పెట్టి పంపింగారు. వాళ్లకు 'వైస్ ప్రెసిడెంట్' ఇస్తే ఈ పేచి వుండదనుకొంటూ ఈ రాజీ పెట్టటం ఒక పది రోజులు పడ్తుంది. అవతల నెలలో సి. యమ్. 'విజిట్' వుంది. నేను ఉండక తప్పదు. సరే ఈ సారి హైదరాబాదు వెళ్లినప్పుడు చూస్తా. మళ్ళీ మనం వెళ్లి కదిలించే వరకూ ఆ 'ఫైలు' కదలదు. ఆ కొత్తపాఠశాల వాళ్ళ స్కూలు ప్రారంభోత్సవం సి. యమ్. ప్రోగ్రాం'లో ఇరికించా లనుకొంటున్నాం. ఆ సందర్భంలో చూస్తా.

'అప్పటికి – మీకు పనులు తక్కువౌతాయా? కాబట్టి ప్రత్యేకంగా ఈ పనిమీదనే పోయిరావాలి.'

'చూద్దాంలెండి. వీలునబట్టి.'

'చూద్దామంటె కాదు. రేపే బయల్దేరాలి. పదిచాలుగా' చేతి వ్రేళ్లు చూపుతూ సైగ చేశాడు వచ్చిన పెద్దమనిషి. కొద్దిగా స్వరం తగు స్థాయిలోకి దించుకొని.

'చాలటానికేముంది. అవసరమైతే మళ్ళీ చూసుకోవచ్చు. చెయ్యి తడుపుతూనే ఉంటాం. పని కానివ్వరు.' జిప్ లాగి ఒక నోట్లకట్ట బయటకు తీసి జిప్ వెనక్కిలాగాడు. తోలు సంచి చేతిలో పెట్టుకొని లేచి నిలబడ్డాడు.' మళ్ళీ జ్ఞాపకం చేయాల్సిన పనిలేదుగా– అంటు నవ్వుకొంటూ అతిథి నిష్క్రమించాడు. శ్రీనివాసరావుగారు నవ్వుతూ అతనితో నాల్గడుగులు వేసి, వెనుతిరిగాడు.

నోట్లకట్టవంక విస్తుపోయి చూస్తున్న రామలక్ష్మమ్మగారు మళ్ళీ ఈ లోకంలో పడడానికి రెండు నిముషాలు పట్టింది తన రక్తం పంచుకొన్న సోదరుడు ఇంతవాడయినందుకు తన హృదయం పొంగిపోయింది

'ఒరేయ్ తమ్ముడూ నీ తెలివితేటలకు తగ్గట్టు మీ బావగారిలా బి. ఏ. నీవూ చదివితే ఎంత పైకిపోయి ఉండువోరా.'

'అక్కయ్యా. పిచ్చిదానివే నువ్వు నేను బావలా బి.ఏ. గిఏ చదివితే నేనూ ఎక్కడో గుమాస్తాగిరో, పంతులుపనో వెలగబెట్టేవాడ్ని తెలిసిందా? బావ తన ప్రమోషన్ గూర్చి పంపగా లన్న . . .' అని బిగ్గరగా నవ్వాడు.

ఆమె నోటివెంట మాట రాలేదు.

## ఆశలేని బ్రతుకు

తోటలో ఎన్ని పూవులు పూస్తున్నాయి
కొన్ని రాలుతున్నాయి వాడుతున్నాయి
కొన్ని పూజకు, కురులలోకి
వెళుతున్నాయి.. కర్మఫలంతో
ఫలితం అనుభవిస్తున్నాయి.
జగతిలో జీవులకు కర్మఫలం
అనుభవించక తప్పదు
లోకంలో జీవిగా జనించిన
నీ జీవితానికి అర్థం లేదని
విచార పడకు
గమ్యం తెలియని నీ జీవిత
నౌకకు లక్ష్యం చూపుతాను
నాలో లీనం చేసి
చరిత్ర పుటల్లో చిరస్థాయిగా
నిన్ను చిత్రీకరిస్తాను
ఆశలు లేక ... మమతను
చంపుకొని కుమిలిపోకు
ఆశలేనిదే బ్రతుకులేదు
కోర్కె లేనిదే జీవితం లేదు
జీవి ఆశాజీవి
జీవిత పరమార్థం తెలియని
జీవులు ఆశలు పెంచుకుంటూ
వాంఛలతో
జీవితాన్ని వెళ్లదీయడం
జీవిత పరమార్థం
జీవితం ఆశతో పెనవేసుకు పోయింది.
ఊత లేనిదే లత సాగదు
ఆశలేని జీవితం నడవదు
నా లక్ష్యానికి ఊతవు నీవు
నాకు నీవు, నీకు నేను
సాగిపోదాం చెలీ
బహుదూరమయిన యీ
గమ్యాన్ని చేరుకుందాం చెలీ!

ఆకుల వి. పానకేశ్వరరావు